**U-18-A**

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2018 - 2019

## జనరల్ సైన్సు - పేపర్ - 2

## జీవశాస్త్రం

## (తెలుగు మీడియం)

## పార్ట్ - ఎ & బి

తరగతి : 8 (గరిష్ఠ. మార్కులు : 40) సమయం : 2.45 ని॥

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నా పత్రంలో (పార్ట్ ఎ,బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నాపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15 ని.లు జవాబులు రాయడానికి 2.30 ని సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నాపత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో మూడు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయాలి.
7. సమాధానం స్పష్టంగా రాయాలి.
8. సెక్షన్ - 3 లో మాత్రమే అంతర్గత ఎంపిక ఉంటుంది.


మార్కులు : 30 **Part - A** సమయం : 2 గం॥

## Section - I

గమనిక : 1. అన్ని ప్రశ్నలకూ జవాబులు రాయాలి.

2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు 4 x 1 = 4

1. కింది పటంను గుర్తించండి. దాని విధి ఏమిటి?



2. సూక్ష్మజీవులు లేకపోతే ఏమవుతుందో ఊహించండి?
3. కప్ప జీవితచరిత్రను పరిశీలించేందుకు చేసిన ప్రాజెక్టులో నీవు ఏ యే పరికరాలను ఉపయోగించావు?
4. కాగితాన్ని పొదుపుగా వాడుకొనేందుకు నీవు తీసుకొనే జాగ్రత్తలు ఏమిటి?

**[ Turn Over**

## Section - II

గమనిక: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.


2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. 5 x 2 = 10

5. కింది సమాచారం చదివి సూక్ష్మజీవులు, అవి కలిగించే వ్యాధులను పట్టిక రూపంలో రాయండి.

సూక్ష్మజీవులు : వైరస్‌లు, బ్యాక్టీరియాలు, ప్రొటోజోవాలు, ఆర్థ్రోపోడాలు

వ్యాధులు : గజ్జి, మలేరియా, కండ్లకలక, టైఫాయిడ్

6. లత మానవునిలో జరిగే ప్రత్యుత్పత్తి విధానమును తెలిపే ఫ్లోచార్టును కింది విధంగా గీచింది. ఇది సరిఅయినదేనా? కాకపోతే సరి చేసి రాయండి.




7. టెస్ట్‌ట్యూబ్ బేబీల గురించి నీకు వచ్చిన సందేహాలను తీర్చుకొనేందుకు డాక్టరును ఏమి ప్రశ్నలు అడుగుతావు?

8. కింది పేరాను చదివి వృక్షకణానికి, జంతుకణానికి భేదాలు రాయండి.

జీవులన్నీ కణాలతో ఏర్పడతాయి. అన్ని కణాలు ఒకే విధంగా వుండవు. అవి చేసే పనిని బట్టి వాటి నిర్మాణంలోను, ఆకారంలోను మార్పులు ఉంటాయి. వృక్షకణాలకు కణకవచం వుంటే జంతుకణాలకు వుండదు. జంతుకణాలలో రిక్తిక చిన్నదిగా వుంటే వృక్షకణాలలో రిక్తిక పెద్దదిగా వుంటుంది. వృక్షకణాల్లలో కనిపించినట్లుగా జంతుకణాలలో హరితరేణువులు వుండవు.

| వృక్షకణము | జంతుకణము |
|---|---|
| | |

[ Contd... 3rd

9. బాల్య వివాహాలు సామాజిక దురాచారం అని నీకు తెలుసుకదా? దీన్ని గురించి సమాజాన్ని చైతన్యపరుచుటకు మీ పాఠశాల విద్యార్థులు ఓ ర్యాలీని తలపెట్టారు. దీనిని ఉద్దేశించి కొన్ని నినాదాలను తయారు చేయండి?

## Section - III

గమనిక : 1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.
2. ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక కలదు. వాటినుండి ఒకటి ఎంపిక చేసుకొని రాయవలెను.
3. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు. $4 \times 4 = 16$

10. ఎ) అమీబాలో జరిగే ప్రత్యుత్పత్తి విధానం, కప్పలో జరిగే ప్రత్యుత్పత్తి విధానాల మధ్య భేదాలను రాయండి.

(లేదా)

బి) ఏ లక్షణాలను బట్టి బాలబాలికలు కౌమారదశకు చేరుకున్నారని తెలుసుకోవచ్చును.

11. ఎ) మజ్జిగలోని లాక్టోబాసిల్లస్‌ను పరిశీలించడానికి మీరు చేయు ప్రయోగ విధానాన్ని రాయండి.

(లేదా)

బి) నీవు ఉల్లిపొరలోని కణాలను పరిశీలించావుకదా? ఈ ప్రయోగ విధానాన్ని తెలపండి.

12. ఎ) కింది తెలిపిన సమాచారాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.

ప్రతిరోజు ఒకేరకమైన పక్షులు కనిపిస్తున్నాయా? ప్రత్యేకించి కొన్ని కాలాలలో హఠాత్తుగా ఏమైనా మార్పులు ఏర్పడినాయా? కొత్తరకం పక్షులు ఎక్కడి నుండి వచ్చాయి? ఈ విధంగా కొత్త పక్షులు మన ప్రాంతానికి ఆహారం, నివాసం కొరకు వస్తుంటాయి. దీనినే 'వలస' అంటారు. ఇలాంటి పక్షులను వలస పక్షులు అంటారు. వర్షాకాలంలో ఎన్నో రకాల పక్షులు మనరాష్ట్రంలో కొల్లేరు, పులికాట్ సరస్సులకు వలస వస్తాయి. ఇవి సమీప గ్రామాలలోని చెట్లపై గూళ్ళు కట్టుకొంటాయి. పూర్వపు రోజుల్లో పక్షుల రాకను శుభసూచకం అని నమ్మేవారు. కానీ ప్రస్తుతం చెట్లు నరికివేతకు గురవుతుండటం వల్ల పక్షులు గూళ్ళుకట్టుకోవడానికి అనువైన స్థలాలు లేక అవి తమ విడిదిని మార్చుకొంటున్నాయి.

1. పై సమాచారం ఏ అంశాన్ని తెలియజేస్తోంది?
2. వేరే ప్రాంతం నుండి కొత్తపక్షులు మన ప్రాంతానికి రావడాన్ని ఏమంటారు?
3. పక్షులు వలస రావాలంటే ఏమి చేయాలి?
4. నీకు తెలిసిన కొన్ని వలస పక్షుల పేర్లు రాయండి?


(లేదా)

బి) కింది పట్టికను చదివి ప్రశ్నలకు సమాధానం రాయండి.

| క్ర.సం | వ్యాధిపేరు | సూక్ష్మజీవి పేరు | వ్యాపించే విధానం |
|---|---|---|---|
| 1 | పొగాకు మొజాయిక్ వ్యాధి | వైరస్ | కీటకాల ద్వారా |
| 2 | చెరకు ఎర్రకుళ్ళు తెగులు | శిలీంధ్రాలు | గాలి, మొలకల ద్వారా |
| 3 | సిట్రస్ కాంకర్ | బ్యాక్టీరియా | గాలి ద్వారా |
| 4 | వేరుశనగ తిక్కా తెగులు | శిలీంధ్రాలు | గాలి, విత్తనాలద్వారా |

1. మొక్కలలో శిలీంధ్రాల ద్వారా వచ్చే వ్యాధులేవి?
2. ఏ య్యే వ్యాధులు గాలి ద్వారా వ్యాపిస్తాయి?
3. వేరుశనగలో తిక్కా తెగులుకు కారణమైన సూక్ష్మజీవి ఏది?
4. వైరస్‌లు దేని ద్వారా పొగాకులో మొజాయిక్ వ్యాధిని కలిగిస్తాయి?

13. ఎ) కింది పటాన్ని పరిశీలించండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.




1. ఈ పటం ఏ వ్యవస్థకు చెందినది
2. ఇందులో A, B, C భాగాలను గుర్తించండి.
3. B భాగము నుండి ఏమి ఉత్పత్తి అవుతాయి?
4. భాగము A యొక్క పని ఏమిటి?

(లేదా)

బి) అమీబాలో జరిగే అలైంగిక ప్రత్యుత్పత్తి విధానం ఏమిటి ? దానిని పటం ద్వారా చూపుము.

Regd.No. | **U-18-B** | Marks:

# సంగ్రహణాత్మక మదింపు - - 2018 - 2019

## జన[redacted]పర్ - 2

## జీవశాస్త్రం

## (తెలుగు మీడియం)

## పార్ట్ - బి

తరగతి : 8 (మార్కులు : 10) సమయం : 30 ని॥లు

| విద్యా ప్రమాణం | $AS_1$ | | | | | $AS_2$ | | | $AS_3$ | | | $AS_4$ | | $AS_5$ | $AS_6$ | | | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 | 5 | 6 | 10 | 14-27 | 2 | 7 | 28 -29 | 3 | 11 | 30-31 | 8 | 12 | 13 | 4 | 9 | 32-33 | | |
| కేటాయించిన మార్కులు | 16 | | | | | 4 | | | 6 | | | 6 | | 4 | 4 | | | 40 | |
| సాధించిన మార్కులు | | | | | | | | | | | | | | | | | | | |

విద్యార్థి పేరు : .............................................................. క్రమ సంఖ్య : ..............................

విద్యార్థులకు సూచనలు :-

1. ప్రతి ప్రశ్నకు $\frac{1}{2}$ మార్కు
2. ప్రతి ప్రశ్నకు కింద 4 ఐచ్ఛికాలు కలవు. వాటిలో సరియైన జవాబును ఎంచుకొని దానిని ఇవ్వబడిన ప్రశ్నలకు తగు సమాధానాలు బ్రాకెట్లలో గుర్తించండి.
3. కొట్టివేసిన, దిద్దిన జవాబులకు మార్కులు ఇవ్వబడవు. $20 \times \frac{1}{2} = 10$

14. రాబర్ట్ బ్రౌన్ కణంలో దీనిని గుర్తించినారు ( )

A) కణకవచము B) కేంద్రకము C) రిక్తిక D) మైటోకాండ్రియా

15. సూక్ష్మదర్శినిలో పదార్థాన్ని పరిశీలించేందుకు దీనిపై గ్లిజరిన్‌వేసి కవర్‌స్లిప్‌తో కప్పుతారు. ఎందుకనగా ( )

A) అది ముడతలు లేకుండా స్పష్టంగా కనిపించేందుకు

B) అది త్వరగా ఆరిపోకుండా వుండేందుకు

C) నీరు సూక్ష్మదర్శిని కటకానికి అంటుకోకుండా వుండేందుకు

D) పై వన్నీ

[ Turn Over

16. కింది వానిలో వైరస్‌ల ద్వారా వచ్చే వ్యాధులు ( )

A) టైఫాయిడ్, డయేరియా B) మలేరియా, అమీబియాసిస్

C) కండ్లకలక, అమ్మవారు D) గుండజబ్బు

17. జతపరచండి ( )

1) ఎర్రకుళ్ళు తెగులు ( ) ఎ) గొర్రె

2) ఆంత్రాక్స్ ( ) బి) కోడి

3) బర్డ్‌ఫ్లూ ( ) సి) చెరకు

A) 1- ఎ, 2- బి, 3- సి B) 1- బి, 2- ఎ, 3- సి

C) 1- సి, 2- ఎ, 3- బి D) 1- బి, 2- సి, 3- ఎ

18. రేబిస్ వ్యాధి దీనివల్ల కలుగుతుంది ( )

A) దోమలు కుట్టడం B) కుక్క కాటు

C) దెబ్బలు తగలడం D) కలుషిత ఆహారం

19. కింది వాక్యాలు చదవండి. జవాబును గుర్తించండి. ( )

1) జ్వరం వచ్చినపుడు వాక్సిన్‌ను వేయించుకోవాలి.

2) పోలియో రాకుండా ఏంటిబయాటిక్‌ను తీసుకోవాలి.

A) 1వది తప్పు 2వది సరైనది B) 1,2 సరైనవే

C) 1,2 సరైనవి కావు D) 1 సరైనదే 2వది తప్పు

20. కింది వానిలో బాహ్యఫలదీకరణం జరుపుకునే జీవులు ( )

A) చేప, కప్ప B) కాకి, కోడి C) గేదె, ఆవు D) పాము, ఉడుత

21. కింది వానిలో అండోత్పాదకాలను గుర్తించండి ( )

| 1) గేదె 2) చిలుక 3) చేప 4) ఆవు 5) కప్ప 6) జింక |
|---|

A) 1, 4, 6 B) 1, 2, 6 C) 2, 3, 5 D) 5, 2, 1

22. వినాళగ్రంథులు విడుదల చేసే స్రావాన్ని ఏమంటారు ( )

A) రక్తము B) ఎంజైమ్ C) హార్మోను D) లాలాజలము

23. బాలురు కౌమార దశకు చేరుకొన్నారని చెప్పే లక్షణాలు ( )

A) ముఖంపై మొటిమలు రావడం B) మీసాలు, గడ్డాలు రావడం

C) ఆడమ్స్ ఆపిల్ ఏర్పడటం D) ఇవన్నియు

24. 1)  2) 

పై పటాలలో తెల్లరక్త కణాన్ని గుర్తించండి ( )

A) 1, 2 B) 1 మాత్రమే C) 2 మాత్రమే D) ఈ రెండూ కావు

25. మగ పుష్పంలో లోపించిన భాగం ................. ( )

A) రక్షక పత్రావళి B) ఆకర్షణ పత్రావళి

C) కేసరం D) కీలాగ్రం

26. కింది వానిలో వలస పక్షిని గుర్తించండి ( )

A) కాకి B) ఫ్లెమింగో C) గ్రద్ద D) చిలుక

27. రెడ్ డేటా బుక్ అనేది దీనిని ఉద్దేశించినది ( )

A) అంతరించిపోతున్న జంతువుల సమాచారం తెలిపేది

B) వలస పక్షుల గురించి తెలిపేది

C) వివిధ ప్రాంతాలలో నివసించే జంతువులను గురించి తెలిపేది

D) విలుప్తమైన జీవుల గురించి తెలిపేది

28. గేదె గిట్టలకు వ్యాధి వచ్చి అది సక్రమముగా నడవలేకున్నది. ఇది ఏ వ్యాధి అయివుండవచ్చును. ( )

A) ఆంథ్రాక్స్ B) మశూచి C) రాబిస్ D) గాలికుంటు

29. టీకాల పనితీరును ప్రశ్నించేందుకు డాక్టరును అడగాల్సిన సరైన ప్రశ్న ( )

A) టీకాలు వేయించుకోవడం వల్ల ఆరోగ్యంగా వుంటామా?

B) టీకాల కంటే ఏంటిబయాటిక్స్ బాగా పనిచేస్తాయా?

C) టీకాలు మనశరీరంలో ఎలా పనిచేస్తాయి?

D) టీకాలు వేయించుకోవడం వల్ల జ్వరం వస్తుందా?

30. వ్యాధుల నుండి దూరంగా వుండడానికి నీవు పాటించే అంశం ( )

A) కాచి చల్లార్చిన నీటిని తాగుతాను

B) ఆహార పదార్థాలను వేడిగా వున్నపుడే భుజిస్తాను

C) పరిసరాలను శుభ్రంగా వుంచుకొంటాను

D) పైవన్నియు

31. నీ మిత్రుడు తన ఇంటి మిద్దె మీద పక్షుల కొరకు గూళ్ళు ఏర్పాటు చేసి అవి తాగేందుకు నీటిని కూడా వుంచాడు. దీనిపై నీ ప్రతిస్పందన ( )

A) ఇది ప్రోత్సహించవలసిన చర్యకాదు

B) ఇది చాలా గొప్పచర్య అతన్ని నేను అభినందిస్తాను

C) ఈ చర్యవల్ల పక్షులు దూరమవుతాయి

D) ఈ చర్యను నేను వ్యతిరేకిస్తాను

32. కింది సూక్ష్మజీవి బేకరీల్లో కేక్ తయారీలో ఉపయోగపడుతుంది ( )

A) ఈస్ట్ B) లాక్టోబాసిల్లస్

C) వైరస్ D) రైజోఫస్

33. నీ ఆరోగ్యాన్ని సంరక్షించుకొనేందుకు కింది వానిలో ఏది సరైన చర్య? ( )

A) వాటర్ బాటిళ్ళలో నిల్వచేసిన నీటిని తాగడం

B) కుళాయినీటిని తాగడం

C) బావి నీటిని తేరు కట్టి తాగడం.

D) కాచి చల్లార్చిన నీటిని తాగడం